క్లుప్తంగా

క్రీడావేదిక ప్రారంభం

చండ్రుగొండ: మండలకేంద్రం చండ్రుగొండలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్మించిన క్రీడాప్రాంగణాన్ని ఎంపీపీ బాణోత్ పార్వతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలతో దేహ దారుఢ్యంతోపాటు పరస్పరం క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. గ్రామాల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయడం శుభసూచకమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, ఎంపీడీఓ అన్నపూర్ణ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కాంత కుమారి, ఎంపీటీసీ దార వెంకటేశ్వరరావు, ఎస్సై విజయలక్ష్మి, ఎస్డీ రసూల్, సర్పంచ్ కుమారి పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు..

అశ్వారావుపేటరూరల్: పలు చోట్ల మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. మండల పరిధిలోని వినాయకపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ పాడియం సత్యవతి చేతుల మీదుగా, పేరాయిగూడెం గ్రామ పంచాయతీలో సుమారు రూ.40లక్షల వ్యయంతో మంజూరైన పనులను ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి చేతుల మీదుగా శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లక్షలాధిరూపాయాల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, సర్పంచ్ నార్లపాటి సుమతి, ఎంపీటీసీ సభ్యులు మిండా హరి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, జె.వెంకన్న, బజారయ్య, నార్లపాటి రాములు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

మణుగూరుటౌన్: ఈ నెల 11న మణుగూరులో జరిగే ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆటా మణుగూరు మండల అధ్యక్షుడు పద్దం సూర్య నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరు మండలంలోని కమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ఆయువుపట్టుగా ఉన్న జీఓ నంబర్ 3ని చట్టం చేయాలని కోరారు. ఆదివాసీ నిరుద్యోగులు, వేధావులు, ఉద్యోగులు వివిధ ఆదివాసీ సంఘాల నేతలు పాల్గొని సభలను జయప్రదం చేయాలని కోరారు. నాయకుడు పి.సూర్యం పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

దుమ్ముగూడెం: సీతమ్మ సాగర్ ప్రాజెక్టు రెండో సారి భూ సేకరణపై సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు కొమరం దామోదర రావు, రైతులు కలిసి కలెక్టర్‌కు మెమోరాండం ఇచ్చారు. సోమవారం గ్రీవెన్స్ డేలో అందజేసిన ఈ వినతిలో రైతాంగానికి తెలపకుండా సర్వే జరపటంపై ఫిర్యాదు చేశారు. అలాగే ఈ సారి ఎకరానికి నష్టపరిహారం రూ.30 లక్షలు ఇవ్వాలని వర్షాకాలంలో వచ్చేపై నీటి మళ్లింపు విషయంలోఎటువంటి చర్యలు చేపడుతున్నారో తెలపాలని కోరారు. కార్యక్రమంలో తుష్టికామరాజు,పాడియంబొజ్జి, కొండ్రు లవేందర్, సీహెచ్ మిత్రా, పాడియం లలిత తదితరులు పాల్గొన్నారు.

వీఓఏ మృతికి సంతాపం

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారంకు చెందిన అంకితగ్రామ సంఘానికి వీఓఏగా పని చేస్తున్న వంద సంపత్‌కుమారి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మరణించింది. విషయం తెలుసుకున్న వీఓఏల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.శ్రీను, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య, సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతిలు సోమవారం వారి ఇంటికి వెళ్లి ఆమె భౌతికాయాన్ని సందర్శించారు. సంతాపం వ్యక్తం చేస్తూ.. పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మండల వీఓఏలు సులోచన, రాము, రమేష్, పద్మ, స్రవంతి, లలిత, నిర్మల, సీపీఐ నాయకులు ఆర్ లక్ష్మీ నారాయణ, మోహన్‌రావు, సర్వర్, కుటుంబరావు, వీరయ్య తదితరులు ఉన్నారు.

గోశాల నిర్మాణానికి విరాళం

భద్రాచలం: సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న గోశాలకు సోమవారం హైదరాబాద్‌కు చెందిన భక్తులు విరాళం అందజేశారు. శేర్‌లింగంపల్లికు చెందిన గోరిపర్తి శ్రీరామమూర్తి రూ.2 లక్షలను ఆలయ అధికారులకు అందజేసి స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ పర్యవేక్షకులు కత్తి శ్రీనివాస్ రశీదు అందజేశారు. దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గోటి తలంబ్రాలు సిద్ధం

దమ్మపేట: శ్రీరామనవమి పర్వదినాన భద్రాచలం రామాలయానికి సమర్పించేందుకు మండలకేంద్రంలోని శ్రీ సీతారామ భక్త కమిటీ ఆధ్వర్యంలో ఆరు లక్షల పైచిలుకు గోటి తలంబ్రాలను సిద్ధం చేశారు. కమిటీ ఆధ్వర్యంలో గత ఆరేళ్లుగా గోటి తలంబ్రాలు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారంతో 6లక్షల 16వేల తలంబ్రాలను సిద్ధం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీటిని నేడు (మంగళవారం) భద్రాచల దేవస్థానంలో అందజేయనున్నట్లు కమిటీ బాధ్యులు మురహరి జ్యోతి, నంద సరస్వతి, కందుకూరి విజయ, అత్తునూరి కుమారి, కుసుమాంభ, భవాని, నాగమణి, పోతినేని రాధ, మహాలక్ష్మి, సీతామహాలక్ష్మిలు తెలిపారు.

ఫైర్‌స్టేషన్ ఏర్పాటు కలేనా?

- ఏటా వేసవిలో పెద్ద ఎత్తున అగ్నిప్రమాదాలు
- 70 కిలోమీటర్ల నుంచి ఫైర్‌ఇంజన్ వచ్చే లోపు సమస్తం భస్మం..
- చర్లలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు స్థానికుల డిమాండ్
- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం



ఉప్పరిగూడెంలో జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఇళ్లు (ఫైల్)



చర్లలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు రిలేదీక్షలు చేస్తున్న ప్రజాపంథా నాయకులు (ఫైల్)



ఆర్‌కొత్తగూడెంలో జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైన పత్తి పంట (ఫైల్)

చర్ల: ఏజెన్సీలో మరో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు కలగానే మిగిలిపోతోంది. ఏటా జరుగుతున్న అగ్నిప్రమాదాలతో భద్రాచలం ఏజెన్సీలో వందలాది ఇళ్లు దగ్ధమవుతుండగా లక్షలాది రూపాయల ఆస్తి బుగ్గిపాలవుతోంది. అగ్నిప్రమాదం జరిగినప్పుడు సమాచారం అందుకున్న వెంటనే ఫైర్‌ఇంజన్ భయలుదేరినప్పటికీ అది నియోజకవర్గంలోని చివరి ప్రాంతానికి చేరుకునే సరికి జరగాల్సింది జరిగిపోతోంది.

లక్షల్లో ఆస్తినష్టం..

ఏటా వేసవిలో జరుగుతున్న అగ్నిప్రమాదాలు ఏజెన్సీ ప్రజానీకాన్ని తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ఏటా సగటున 30 నుంచి 40 మేర ఇళ్లు దగ్ధమవుతుండగా, 40 నుంచి 50 వరకు వరికుప్పలు, పత్తి గోదాములు గడ్డివాములు దగ్ధమవుతున్నాయి. ఈ క్రమంలో నియోజకవర్గంలో రూ.1 కోటి మేర ఆస్తినష్టం వాటిల్లుతోంది. ఈ ఏడాది డిశంబర్ నుంచి చర్ల మండలంలోని ఉప్పరిగూడెం, లింగాపురం, రాళ్లగూడెం, దానవాయిపేట, సీఆర్‌కాలనీ, ఆర్ కొత్తగూడెం తదితర గ్రామాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకోగా సుమారు రూ.30 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లింది.

అగ్నిప్రమాదాలు జరిగి సర్వం కోల్పోయి నిరాశ్రయులవుతున్న బాధితులకు ప్రభుత్వం అందించే సాయం అంతంత మాత్రంగానే ఉంటోంది. ఇల్లు కాలిన రోజు 50 కిలోల బియ్యం, సుమారు రూ.500 విలువ చేసే నిత్యావసరాలతో పాటు వారం పది రోజుల తరువాత రూ.8 వేల నగదును ఇచ్చి అధికారులు, ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నారు. గతంలో ఇళ్లు కాలిన కుటుంబాలకు ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం, ఆర్‌పీహెచ్ పథకాల ద్వారా ఇళ్లను కేటాయించే వారు. కానీ ప్రస్తుతం ఆ పథకాలు రద్దయ్యి వాటి స్థానంలో డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించబడుతున్నప్పటికీ కనీసం వాటిని అయినా అగ్నిప్రమాద బాధితులకు కేటాయించడం లేదు.

నియోజకవర్గం మొత్తానికి ఒకే అగ్నిమాపక కేంద్రం..

భద్రాచలం నియోజకవర్గంలోని భద్రాచలం, చర్ల దుమ్ముగూడెం మండలాలకు భద్రాచలంలో ఉన్న ఒకే ఒక్క ఫైర్‌స్టేషన్ దిక్కుగా ఉంది. భద్రాచలం నుంచి చర్ల మండలంలోని మారుమూలన ఉన్న పూసుగుప్పకు 20 కిలోమీటర్లు, వెంకటాపురం రూట్‌లో ఉన్న సుబ్బంపేటకు 65 కిలోమీటర్లు, కుర్నపల్లికి 55 కిలోమీటర్లు, పులిగుండాలకు 45 కిలోమీటర్ల దూరం ఉంటుంది. భద్రాచలం నుంచి దుమ్ముగూడెం మండలంలోని మారుమూల శివారు గ్రామాలకు సగటున 35 నుంచి 45 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు భద్రాచలంలో ఉన్న ఫైర్ స్టేషన్ నుంచి ఈ ప్రాంతాలకు ఫైర్‌ఇంజన్ వచ్చి మంటలు ఆర్పడానికి కనీసం గంటన్నర నుంచి రెండు గంటల సమయం పడుతోంది. ఈ సందర్భంలో మంటలను ఆర్పేందుకు స్థానికులు ప్రయత్నాలు సాగిస్తున్నప్పటికీ అవి ఫలించక ఇళ్లు కాలిబడిదవుతున్నాయి. బాధితులు కట్టుబట్టలే మిగులుతున్నాయి.

చర్ల మండలంలో ఫైర్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలంటూ ఏళ్ల తరబడిగా ఇక్కడి రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మాత్రం పట్టనట్లుగానే వ్యవహరిస్తూ కాలం గడుపుతున్నాయి.

సకాలంలో రాకపోవడంతో నష్టం



వారం రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో మా ఇళ్లు పూర్తిగా కాలిపోయింది. భద్రాచలం నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పేలోపు ఇక్కడ ఇళ్లంతా పూర్తిగా కాలిపోయింది. రూ.9 లక్షల ఆస్తినష్టం జరిగింది. అదే స్థానికంగా ఫైర్‌స్టేషన్ ఉన్నట్లయితే ఇంత నష్టం జరిగి ఉండేది కాదు.

– తుర్రం రామకృష్ణ, అగ్నిప్రమాద బాధితుడు, దానవాయిపేట

తీవ్ర నష్టం వాటిల్లుతోంది..



ఏజెన్సీలో చిన్న ప్రమాదం జరిగినా క్షణాల్లో ఇళ్లు కాలిబూడిదవుతున్నాయి. ఆర్పే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలించడం లేదు. అగ్నిమాపక కేంద్రం స్థానికంగా ఉంటే నష్టం కొంత మేర అయినా ఆస్తినష్టం తగ్గే అవకాశాలు ఉంటాయి. ప్రభుత్వం, అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకోవాలి.

– రుంజా రాజారావు, దానవాయిపేట, చర్ల మండలం

చర్లలో ఏర్పాటు చేయాలి..



చర్ల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఫైర్‌స్టేషన్ కోసం ఏళ్ల తరబడిగా పోరాటాలు చేస్తూ ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్నాం. మరిన్ని అగ్నిప్రమాదాలు జరిగి నష్టం పెరగక ముందే అధికారులు, ప్రభుత్వం స్పందించాలి.

– కొండా చరణ్, కార్యదర్శి, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా

కల్యాణానికి సర్వం సిద్ధం

బూర్గంపాడు: గోదావరి నదీతీరంలో ఇరవెండి గ్రామంలోని సంతాన వేణుగోపాలస్వామి తిరుకల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆలయానికి రంగులు వేసి సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి తిరుకల్యాణం జరుగుతుంది. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం ఉంటుంది. అదేవిధంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కల్యాణాన్ని వీక్షించేందుకు జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తారు. కల్యాణోత్సవ ఏర్పాట్లను తాళ్లూరి ట్రస్ట్ వ్యవస్థాపకుడు తాళ్లూరి పంచాక్షరయ్య, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, సర్పంచ్ కొర్సా లక్ష్మి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావులు పర్యవేక్షిస్తున్నారు.



కల్యాణానికి ముస్తాబైన వేణుగోపాలస్వామి ఆలయం

‘ఆదివాసీలతో ప్రాణభయం ఉంది..’

భద్రాచలంటౌన్: ఆదివాసీల నుంచి తమకు ప్రాణభయం ఉందని, పోలీసులు రక్షణ కల్పించాలని స్థానిక భూ యజమానులు కోరారు. పట్టణంలోని రెడ్డి సత్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పట్టణంలోని రాజుపేట కాలనీలో గురుకుల రెసిడెన్సీ పాఠశాల పక్కన తాతముత్తాతల నుంచి సక్రమించిన 8 ఎకరాల పట్టా భూమి తమకుందని, ఆ స్థలాన్ని మూడు నెలల క్రితం కొందరు ఆదివాసీలు ఆక్రమించి గుడిసెలు వేశారని తెలిపారు. పూర్తి ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, ఆ పత్రాలు ఆధారంగా పోలీసులు పలుమార్లు నోటీసులు జారీ చేసి గుడిసెలను తొలగించాలని తెలిపారు. నాటి నుంచి తమకు రోజు రోజుకూ బెదిరింపులు ఎక్కువైనట్లు వాపోయారు. తమ కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళకు గురవుతున్నారని, అధికారులు రక్షణ కల్పించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సంబంధిత భూ యజమానుల కుటుంబ సభ్యులు రాసాల మధుబాబు, రాసాల నాగేంద్రబాబు, రాసాల కనకదుర్గ, కొరకాసు అన్నపూర్ణ, రాసాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వెలుగులోకి ప్రజా సమస్యలు



సమావేశంలో మాట్లాడుతున్న అయోధ్య, పార్టీ నాయకులు

మణుగూరుటౌన్: మణుగూరు మున్సిపాలిటీలో సీపీఐ చేపట్టిన ప్రజాపోరు యాత్రలో పలు సమస్యలు వెలుగుచూశాయని, ఆ సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పోరాడుతుందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్యాచారి అన్నారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మణుగూరు మున్సిపాలిటీని గ్రామ పంచాయతీగా మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మణుగూరు మున్సిపాలిటీలోని రూరల్ ఏరియాలో ఎస్సీ, ఎస్టీలు 80 శాతం ఉన్నారని, వారంతా వ్యవసాయ కూలీలుగా జీవన సాగిస్తున్నారని తెలిపారు. మణుగూరు పంచాయతీ కాకపోవడం వల్ల వారికి ఉపాధి హామీ పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మణుగూరు నుంచి కమలాపురం వయా అన్నారం, కొత్తకొండాపురం రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, మణుగూరు నుంచి రాయిగూడెం కాలనీ వయా ఉడతానిగుంపు , కట్టుమల్లారం, కమలాపురం రహదారి ఇటీవల వరదల కారణంగా పూర్తిగా పాడైపోయిందని వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలో డ్రెయినేజీలు, రోడ్లు, సరిగా లేక పారిశుద్ధ్యం పేరుకు పోయిందని వివరించారు. సమస్యలను స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలతోపాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, లక్ష్మీ నారాయణ, అక్కి నర్సింహారావు, కామిశెట్టి రామారావు, రాయుడు, సొందె కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ

బూర్గంపాడు: ఇరవెండి గ్రామంలోని చోళుల కాలం నాటి శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, తాళ్లూరి ట్రస్ట్ వ్యవస్థాపకుడు తాళ్లూరి పంచాక్షరయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు వీరికి ఆశీర్వాచనాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు. బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్లు పంపిణీ

అశ్వాపురం: పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని నెల్లిపాకబంజర గ్రామంలో యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అక్కిన శ్రీనివాసరావు, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యుడు బత్తుల కిషోర్, నాయకులు బిక్కసాని సత్యనారాయణ, భీమరాజు, ఓబిలినేని ఉమామహేశ్వరరావు, నెహ్రు, సంతోష్, చెంచలపు బలరాం, వెంకటరమణ, లంక సాయితేజ, యువత పాల్గొన్నారు.

ర్యాగింగ్‌ను తరిమి కొట్టాలి

బూర్గంపాడు: ప్రపంచీకరణ నేపథ్యంలో రోజురోజుకూ పెరిగిపోతున్న ర్యాగింగ్ విష సంస్కృతిని నేటి యువత తిప్పికొట్టాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు పున్నంచంద్ కోరారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ర్యాగింగ్ భూతానికి వందలాదిమంది యువత ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఆత్మహత్యలకు పాల్పడి ప్రాణాలు పోగొట్టుకుని కన్న వారికి విషాదం మిగల్చవద్దని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిన వార్డు సభ్యులు

అశ్వాపురం: మండల పరిధిలోని బట్టీలగుంపు గ్రామ పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు సప్కా నరసింహారావు, టీడీపీ వార్డు సభ్యుడు కలివేటి మనోహర్ మణుగూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రేగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

వ్యవసాయ రంగంలో అవకాశాలు



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న కళాశాల సిబ్బంది

అశ్వారావుపేటరూరల్: వ్యవసాయ రంగంలో వ్యాపార అవకాశాలు కొదవలేదని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ షేక్ అహ్మద్ హుస్సేన్ అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో సోమవారం ఐసీఏఆర్ షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక 2022–23లో భాగంగా సోమవారం ‘జీవ శిలింద్ర నాశినిలు, జీవ నియంత్రణ’ఉత్పత్తుల సాంకేతికపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవ శిలింద్ర నాశినిలు, జీవ నియంత్రణ ఉత్పత్తులకు రాబోయే రోజుల్లో డిమాండ్ ఏర్పడుతాయని అన్నారు. అలాగే ఈ ఉత్పత్తులతో వ్యవసాయ రంగంలో వ్యాపార అవకాశాలు విస్తృతంగా ఉంటాయని చెప్పారు. అనంతరం పలువురు శాస్త్రవేత్తలు విద్యార్థులకు వ్యవసాయ రంగంలో వ్యాపార అవకాశాలు, ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు వెంకన్న, ఐవీ శ్రీనివాసరెడ్డి, గోపాలకృష్ణమూర్తి, కె.నాగాంజలి, ఎస్.మధుసూధన్‌రెడ్డి, ఎం.రాంప్రసాద్, రెడ్డి ప్రియ, జాంబమ్మ, టీచింగ్ అసోసియేట్స్ దీపక్ రెడ్డి, అశ్విని, అవేర పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మణుగూరురూరల్: మణుగూరు మండలంలోని చెరువు ముందు సింగారం గ్రామానికి చెందిన ఈ సూరయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.60 వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్ అన్నారు. ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకుని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కేసీఆర్ కల్పించారన్నారు. ఆపదలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం కేసీఆర్ సహాయనిధి చెక్కులను మంజూరు చేస్తూ..అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న విప్ రేగా కాంతారావు

కార్పొరేట్లకు దోచి పెడుతున్న పాలకులు

అశ్వారావుపేటరూరల్: కార్మిక, కర్షకుల శ్రమతో నిర్మితమైన ప్రభుత్వ వనరులను నేటి ప్రజా వ్యతిరేక పాలకులు పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నవరపు కనకయ్య ఆరోపించారు. స్థానిక సత్యసాయి కల్యాణ మండపం ఆవరణలో సోమవారం జరిగిన ఏఐకేఎస్, ఏఐడబ్ల్యూ, సీఐటీయూ అనుబంధ రైతు, వ్యవసాయ కార్మిక, శ్రామిక సంఘాల మండల కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడం బాధాకరమని అన్నారు. ఈ పథకం ద్వారా దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలే కూలీలుగా పని చేస్తున్నారని వారి శ్రమను పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారని విమర్శించారు. అలాగే గిట్టుబాటు ధర నిర్ణయించకుండా రైతును దివాలా తీసే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని చెప్పారు. విద్యుత్ సంస్కరణల పేరుతో రైతులే విద్యుత్ ధరలు భరించేలా చేస్తున్నారని అన్నారు. ఈ వ్యతిరేక విధానాలపై వచ్చే ఏప్రిల్ 5వ తేదీన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్, కొక్కెరపాటి పుల్లయ్య, ఏజే.రమేష్, బి.చిరంజీవి, పిట్టల అర్జున్, కేసుపాక నరసింహారావు, గంగరాజు, గడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న సీఐ రమేష్ తదితరులు

దుమ్ముగూడెం: యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం కలగడంతో పాటు శరీర ధృఢత్వం పెరుగుతుందని సీఐ దోమల రమేష్ అన్నారు. సోమవారం ములకపాడు వైద్యశాల ఆవరణలోని క్రీడా మైదానంలో దుమ్ముగూడెం యువత ఆధ్వర్యంలో కొర్సా వెంకటేశ్వర్లు సహకారంతో నిర్వహిస్తున్న మండలం స్థాయి క్రికెట్ పోటీలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి దగ్గర క్రికెట్ పోటీలు నిర్వహించడం వల్ల పండగ వాతావరణం నెలకొందన్నారు. పోటీలు స్నేహపూరిత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, సర్పంచ్‌లు కల్లూరి దేవి, తెల్లం వరలక్ష్మి, సోడి జ్యోతి, కారం బాలరాజు, గుండి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నే సత్యనారాయణ మూర్తి, నాయకులు కణితి రాముడు, దామెర్ల శ్రీనివాస్, కెల్లా శేఖర్, మోతుకూరి శ్రీకాంత్, డాక్టర్ పుల్లారెడ్డి, ఏవీఎస్పీ రాష్ట్ర నాయకులు సోయం కామరాజు, సొందే మల్లూరు, ఏటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు తదితరులు పాల్గొన్నారు.

10న బీసీ గర్జన మహాసభ

అశ్వారావుపేటరూరల్: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న సత్తుపల్లిలో జరిగే బీసీ గర్జన మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు లింగిశెట్టి వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభకు బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరు అవుతారని, నియోజకవర్గంలోని బీసీలంతా తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. బీసీల సమస్యలు, డిమాండ్‌ల పరిష్కారానికి ఐక్యంగా ఉండి పోరాటాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు వీరంకి నాగసుబ్బారావు, టి.సూరిబాబు, ఆరేపల్లి రాంబాబు, ఆరేపల్లి సాంబశివరావు, కాంతారావు, బుచ్చిబాబు, శ్రీనివాసరావు, ముడుపు రమణ, లక్కినేని నరేంద్ర, జీవన్‌రావు, బాబురావు, ప్రసాద్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో భాగస్వాములవ్వాలి

భద్రాచలంటౌన్: మహిళలు సామాజిక హక్కుల కోసం అన్ని రంగాలలో భాగస్వామ్యం పెంచుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి అన్నారు. స్థానిక సీపీఎం కార్యాయలంలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో 1909వ సంవత్సరంలో మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులకు స్ఫూర్తిగా మార్చి 8న మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో యు.జ్యోతి, సంక నర్మద, సాహితి స్రవంతి, సోంపాక సీత, సీతాలక్ష్మి, లీలావతి, కుసుమ, జ్యోతి, గంగ, రమణ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండ: జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బాణోత్ పార్వతి, ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మలాజ్యోతి, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి, సూపర్‌వైజర్ శకుంతల, వివిధ శాఖల్లో పనిచేసే మహిళా ఉద్యోగులను, ప్రజాప్రతినిధులను ఎంపీడీఓ అన్నపూర్ణ ఘనంగా సత్కరించారు.

ములకలపల్లి: నేటి ప్రపంచంలో స్త్రీలు అనేక రకాలుగా వేధింపులకు గురైతున్నారని, మహిళా చట్టాలను వినియోగించుకుని వాటిపై పోరాడాలని ఎంపీపీ మట్ల నాగమణి, జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని గుడ్‌షఫర్డ్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడారు. అనంతరతం మహిళా ప్రజాప్రతినిధులను దుశ్శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో దమ్మపేట క్లస్టర్ సీడీపీఓ రేవతి, ఎంపీటీసీ శనగపాటి మోహరమణి, నూపా సరోజిని, సిస్టర్ నిర్మల, జీవనజ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్ జయంత్, సూపర్‌వైజర్లు నాగమణి, సామ్రాజ్యం, జ్ఞానసుందరి, మాధవి పాల్గొన్నారు.



చండ్రుగొండ: సన్మానం పొందిన మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు

అశ్వాపురం: మహిళల సంక్షేమానికి ఎన్నో చట్టాలు ఉన్నాయని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఐసీడీఎస్ బూర్గంపాడు ప్రాజెక్ట్ సీడీపీఓ సీతరాములు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మల్లెలమడుగు సెక్టార్ పరిధిలోని తుమ్మలచెరువులోని రైతువేదికలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు సీడీపీఓ సీతరాములు, సర్పంచ్ బండ్ల సంధ్యారాణి, ఎంపీటీసీ తాటి పూజితను ఘనంగా సన్మానించారు.